నమస్తే తెలంగాణ
# నిపుణ 10.
Guide to Excellence

www.nipuna.ntnews.com,
www.facebook.com/ntnipuna

nipuna
Every Wednesday Free Supplement

4 డిసెంబర్ 2024
పేజీలు 12

**ప్రైవేట్ సంపద**

- ప్రజా సంక్షేమం పేరుతో ప్రైవేట్ వ్యక్తుల ఆస్తులను ఇష్టారీతిన సేకరించడం తగదని సుప్రీంకోర్ట్ తీర్పులో వెల్లడించింది.
- సుప్రీంకోర్ట్ చిహ్నం మారింది. కోర్ట్ భవనం, రాజ్యాంగ పుస్తకం అలాగే యతో ధర్మస్య తతో జయః అని రాసి ఉంటుంది. ఎక్కడ ధర్మం ఉంటుందో అక్కడ విజయం ఉంటుందని దీని భావం.

## రాష్ట్రాలు-వార్తాంశాలు

**గుజరాత్**

- దేశంలోనే అత్యంత పెద్ద హైడ్రోజన్ బ్లెండింగ్ ప్రాజెక్ట్‌ను అదాని గ్రూప్ ప్రారంభించింది.
- ప్రపంచంలోనే అతిపెద్ద పునరుత్పాదక శక్తి పార్క్‌ను కచ్ జిల్లా ఖవ్దాలో ఏర్పాటు చేయనున్నారు.
- దేశంలో తొలి సౌర గ్రామం మొఢెరా గుజరాత్‌లో ఉంది.
- దేశంలో సహకార వ్యవస్థలో తొలి సైనిక పాఠశాల గుజరాత్‌లో ప్రారంభించారు.

**రాజస్థాన్**



- దేశంలో రైళ్లను పరీక్షించేందుకు ప్రత్యేకంగా ట్రాక్‌ను రాజస్థాన్‌లో నిర్మిస్తున్నారు. ఇందుకు రూ.820 కోట్ల వ్యయం చేయనున్నారు.
- రాజస్థాన్‌లోని బెవార్‌లో ఆర్టిఫ మ్యూజియమ్‌ను ఏర్పాటు చేయనున్నారు. గతంలో సమాచార హక్కు ఉద్యమం ఇక్కడే ప్రారంభమయ్యింది.
- దేశంలో ఉత్తమ పర్యాటక గ్రామంగా దేవ్ మాలి నిలిచింది. నవంబర్ 27న జరిగిన కార్యక్రమంలో అవార్డ్‌ను ఇవ్వనున్నారు.
- పది సంవత్సరాలకు రహదారి భద్రత కార్యాచరణను ప్రకటించిన దేశంలో తొలి రాష్ట్రం రాజస్థాన్.
- పూర్తిగా నెయ్యితో నిర్మించిన దేవాలయం బికనీర్‌లో ఉంది. దీని పేరు బండసార్ జైన దేవాలయం. ఐదో జైన తీర్థంకరుడు సుమతినాథ జ్ఞాపకార్థం దీన్ని నిర్మించారు.
- ప్రపంచంలోనే తొలిసారి ఓం ఆకారంలో దేవాలయాన్ని రాజస్థాన్‌లోని పాలి జిల్లా జాడాన్ అనే గ్రామంలో నిర్మించారు.
- రాజస్థాన్‌లోని కరౌలి జిల్లాలో పెద్ద ఎత్తున ఇనుము ఖనిజపు ధాతువులను గుర్తించారు.

**పంజాబ్**

- సడక్ సురక్ష దళాన్ని పంజాబ్ రాష్ట్రంలో ఏర్పాటు చేశారు. రహదారి ప్రమాదాలు నివారించేందుకు ఇది ఉద్దేశించింది. నడకను హక్కుగా ప్రకటించిన తొలి రాష్ట్రం పంజాబ్. అలాగే రహదారి ప్రమాదాల నివారణకు ప్రత్యేక యాప్‌ను కూడా అందుబాటులోకి తెచ్చారు.

**హర్యానా**

- దేశంలో మొట్టమొదటి రాజ్యాంగ మ్యూజియాన్ని హర్యానాలోని సోనేపట్‌లో ఉన్న జిందాల్ యూనివర్సిటీలో ఆవిష్కరించారు.
- దళితుల ఉప కోటాను అమలు చేస్తున్న దేశంలో మొట్టమొదటి రాష్ట్రం హర్యానా.

**ఢిల్లీ**



- దేశంలో తొలిసారి నీటి లోపల మునిగి ఉన్న మ్యూజియాన్ని ఢిల్లీలో ఏర్పాటు చేశారు. హుమాయూన్ సమాధి వద్ద దీన్ని నిర్మించారు.
- దేశంలో తొలి ఆయుర్వేద కేఫ్ ఢిల్లీలో ప్రారంభించారు.

**ఉత్తర్‌ప్రదేశ్**

- దేశంలో తొలి వేద 3డీ మ్యూజియాన్ని వారణాసిలో ప్రారంభించారు.
- శ్రీరామచంద్రుడి విల్లు ఆకారంలో మొట్టమొదటిసారి అద్దాలతో స్కైవాక్ బ్రిడ్జిని చిత్రకూట్‌లో ఏర్పాటు చేశారు.
- బాలికల కోసం ప్రత్యేకంగా సైనిక పాఠశాల దేశంలో తొలిసారి ఉత్తర్‌ప్రదేశ్‌లోనే ప్రారంభమైంది.
- ప్రపంచంలోనే తొలిసారి ఏషియన్ కింగ్ రాబందుల కోసం కన్జర్వేషన్, బ్రీడింగ్ సెంటర్‌ను ఉత్తర ప్రదేశ్‌లో ఏర్పాటు చేయనున్నారు.

**మధ్యప్రదేశ్**

- దేశంలో అత్యంత అధునాతన గోశాలను గ్వాలియర్‌లోని లలిత్ పారాలో ప్రారంభించారు. దీనికి ఆదర్శ గౌశాల అని పేరు పెట్టారు. ఇది కంప్రెస్డ్ బయోగ్యాస్ ప్లాంట్.
- బాలికలు కోసం శానిటరీ న్యాప్కిన్లు కొనేందుకు నగదును ఇవ్వనున్న తొలి రాష్ట్రం మధ్య ప్రదేశ్.
- పట్టణాల్లో కూడా ఆయుష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయనున్న తొలి రాష్ట్రం మధ్య ప్రదేశ్.
- పీఎం స్వనిధిలో అగ్రస్థానంలో ఉన్న రాష్ట్రం మధ్య ప్రదేశ్.
- ఒకే రోజు 1.1 మిలియన్ల మొక్కలు నాటడం ద్వారా ఇండోర్‌లో రికార్డ్ సృష్టించారు. జూలై 14న ఇది జరిగింది.
- దేశంలో తొలిసారి చిన్న సంస్థల రంగంలో ఎల్ఎన్‌జీ ప్లాంట్‌ను మధ్య ప్రదేశ్‌లోని విజయ్‌పూర్‌లో ఏర్పాటు చేశారు.
- దేశంలోనే తొలిసారి శుభ్రత, ఆరోగ్య ఆహార 'స్ట్రీట్ ప్రసాదం' అనే పేరుతో ఉజ్జయినిలో ప్రారంభించారు.

**జార్ఖండ్**

- దేశంలో మైకా గనులను తొలిసారి బాల కార్మిక రహితంగా ఎన్‌సీపీసీఆర్ ప్రకటించింది.
- తూర్పు భారతదేశంలో తొలి దివ్యాంగ



విశ్వవిద్యాలయాన్ని జార్ఖండ్‌లో ఏర్పాటు చేశారు.
- దేశంలో తొలిసారి అంతర్‌భూభాగంలో కోల్ గ్యాసిఫికేషన్ ప్రాజెక్ట్ జామ్‌తారా జిల్లాలో ప్రారంభమైంది.
- దేశంలో తొలిసారి రాబందుల రెస్టారెంట్‌ను జార్ఖండ్‌లో అందుబాటులోకి తెచ్చారు. రాబందులకు ఆహారాన్ని ఇక్కడ అందిస్తారు.

**బీహార్**

- సుల్తాన్‌గంజ్ రైల్వే స్టేషన్‌కు అజ్‌గైబినాథ్ ధామ్ అని పేరు పెట్టారు.
- దేవాలయాలు, మఠాలు, ట్రస్ట్‌లు విధిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలనే నిబంధనను బీహార్‌లో ప్రవేశపెట్టారు.
- పక్షుల సంరక్షణ చేపట్టాలని పాట్నా ప్రకటనలో పేర్కొన్నారు.

## ఎకానమీ

**పంటలకు మద్దతు**

- వ్యవసాయ వ్యయాల, ధరల కమిషన్ (సీ



ఏసీపీ) సిఫారసుల మేరకు 2024–25లో ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి 14 పంటలకు కనీస మద్దతు ధరలను ప్రకటించారు.
- ధాన్యం (సాధారణ)కు రూ.2300, వరి ధాన్యం (ఏ గ్రేడ్) రూ.2320, జొన్నలు (హైబ్రిడ్) రూ.3371, జొన్నలు (మాల్దండి) రూ.3421, సజ్జలు రూ.2625, రాగులు, రూ.4290, మొక్కజొన్న రూ.2225, కందులు రూ.7550, పెసలు రూ.8682, వేరుశనగ రూ.6783, పొద్దుతిరుగుడు రూ.7280, సోయాబీన్ (ఎల్లో) రూ.4892, నువ్వులు రూ.9267, వైగర్ సీడ్ రూ.8717, పత్తి (మధ్యస్థ పింజ) రూ.7121, పత్తి (పొడవు పింజ) రూ.7521గా నిర్ణయించారు.

**2025–26 రబీ పంటలకు కనీస మద్దతు ధర**

- గోధుమలు రూ.2275, ఆవాలు రూ. 5650, ఎర్ర కందిపప్పు (మైసూర్ పప్పు) రూ.6425, శనగలు రూ.5440, పొద్దుతిరుగుడు రూ.5800, బార్లీ రూ.1850గా ప్రకటించారు.

**మానవాభివృద్ధి సూచీ**


- మానవాభివృద్ధి సూచీ 2023–24లో భారత్ 134వ స్థానంలో ఉంది. స్విట్జర్లాండ్ (0.967) నార్వే (0.966), ఐస్‌లాండ్ (0.959), హాంకాంగ్ (0.956), డెన్మార్క్ (0.952) వరుసగా మొదటి ఐదు స్థానాల్లో నిలిచాయి.
- చివరి ఐదు స్థానాల్లో సోమాలియా (0.380) 193, దక్షిణ సూడాన్ (0.381) 192, సెంట్రల్ ఆఫ్రికన్ రిపబ్లిక్ (0.387) 191, నైగర్ (0.394) 190, చాడ్ (0.394) 189వ స్థానాల్లో ఉన్నాయి.
- 2022లో దేశ ప్రజల సగటు ఆయుర్దాయం 67.7 ఏళ్లు. 2022లో తలసరి స్థూల ఆదాయం 6951 అమెరికన్ డాలర్లు, 2022లో ఎక్స్‌పెక్టెడ్ ఇయర్స్ ఆఫ్ స్కూలింగ్ 12.6 సంవత్సరాలుగా, మీన్ ఇయర్స్ ఆఫ్ స్కూలింగ్ 6.6 సంవత్సరాలుగా నమోదయ్యింది.

**అవినీతి సూచీ**

- ప్రపంచ అవినీతి సూచీ- 2023లో భారత్ (స్కోర్ 39) 93వ స్థానంలో నిలిచింది. మొత్తం 180 దేశాలతో ఈ సూచీని రూపొందించారు. అతితక్కువ అవినీతి గల దేశాల్లో డెన్మార్క్ (90 స్కోర్), ఫిన్లాండ్ (87), న్యూజిలాండ్ (85), నార్వే (84), సింగపూర్ (83) మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. సోమాలియా (11) 180, సిరియా (13), దక్షిణ సూడాన్ (13) 177, వెనెజులా (13) 177, యెమెన్ (16) 176వ ర్యాంక్‌తో చివరి ఐదు స్థానాల్లో నిలిచాయి.
- 2022 ప్రపంచ అవినీతి సూచీలో భారత్ 40వ స్థానంలో ఉంది.

**ప్రపంచ ఆకలి సూచీ**

- ప్రపంచ ఆకలి సూచీ 2023ను 127 దేశాలతో రూపొందించారు. దీనిలో భారత్




(స్కోర్ 27.3) 105వ స్థానంలో ఉంది. బెలారస్, బోస్నియా అండ్ హెర్జ్‌గోవినా, చిలీ, చైనా, క్రొయేషియా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. సోమాలియా 127, యెమెన్ 126, చాడ్ 125, మడగాస్కర్ 124వ ర్యాంకులతో చివరి ఐదు స్థానాల్లో నిలిచాయి. 2022 ప్రపంచ ఆకలి సూచీలో భారత్ 107వ స్థానంలో ఉంది.

**గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్**

- గ్లోబల్ జెండర్ గ్యాప్ రిపోర్ట్- 2024లో భారత్ 129వ స్థానంలో నిలిచింది. దీన్ని 146 దేశాల లింగ సమానత్వంపై రూపొందించారు. ఐస్‌లాండ్, ఫిన్లాండ్, నార్వే, న్యూజిలాండ్, స్వీడన్ వరుసగా మొదటి ఐదు స్థానాల్లో ఉన్నాయి. గినియా 142, ఇరాన్ 143, చాడ్ 144, పాకిస్థాన్ 145, సూడాన్ 146వ ర్యాంకులతో చివరి ఐదు స్థానాల్లో నిలిచాయి.

**నవరత్న, మహారత్న కంపెనీలు**



- 2024లో 4 ప్రభుత్వ రంగ సంస్థలకు నవరత్న హోదా ప్రకటించింది. అవి..

1) నేషనల్ హైడ్రాలిక్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌హెచ్‌పీసీ)
2) సోలార్ ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఈసీఐ)
3) సట్లెజ్ జల విద్యుత్ నిగమ్ లిమిటెడ్ (ఎస్‌జేవీఎన్ఎల్)
4) ఆర్‌సీఐఎల్- రైల్‌టెల్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా

- ప్రస్తుతానికి నవరత్న హోదా గల కంపెనీల సంఖ్య- 24
- 2024లో మహారత్న హోదాను పొందిన కంపెనీ హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ఏఎల్).
- ప్రస్తుతానికి మహారత్న హోదా ఉన్న కంపెనీల సంఖ్య 14

**విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు**

- 2023–24లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు (ఎఫ్‌డీఐ) పెట్టిన మొదటి ఐదు దేశాలు

1) సింగపూర్- 11.77 బిలియన్ డాలర్లు
2) మారిషస్- 7.97 బి.డా.
3) యూఎస్ఏ- 4.99 బి.డా.
4) నెదర్లాండ్స్- 4.93 బి.డా.
5) జపాన్- 3.17 బి.డా.

**2023–24లో అత్యధిక ఎఫ్‌డీఐలను ఆకర్షించిన రాష్ట్రాలు**

1) మహారాష్ట్ర- 30 శాతం
2) కర్ణాటక- 22 శాతం
3) గుజరాత్- 17 శాతం
4) ఢిల్లీ- 13 శాతం
5) తమిళనాడు- 5 శాతం

**శ్రీనివాసుల శెట్టి**

- ఎస్‌బీఐ ఛైర్మన్‌గా చల్లా శ్రీనివాసుల శెట్టి నియమితులయ్యారు. ఈయన గద్వాల జిల్లా మానవపాడు మండలంలోని పెద్దపోతులపాడ గ్రామం లో జన్మించారు.

**విలువైన కరెన్సీ**

- ప్రపంచంలోనే అత్యంత విలువైన కరెన్సీగా దీనార్ (కువైట్) మొదటి స్థానంలో నిలిచింది. ఒక దీనార్ విలువ రూ.270. 23లతో సమానం. ఆ తర్వాతి దేశాలు

2) బహ్రెయిన్- రూ.220.4
3) ఒమనీ రియాల్- రూ.215.84
4) జోర్డానియన్ దీనార్- రూ.117.10
5) జిబ్రాల్టర్ పౌండ్- రూ.105.52
6) బ్రిటన్ పౌండ్- రూ.105.54

**పప్పుధాన్యాల ఉత్పత్తి**

- ప్రపంచంలోనే పప్పుధాన్యాలను ఉత్పత్తి చేస్తున్న దేశాల్లో భారత మొదటి స్థానంలో ఉంది. 28 మిలియన్ మెట్రిక్ టన్నుల ఉత్పత్తి చేస్తుంది.

2) మయన్మార్- 5.5 మి.మె.ట
3) కెనడా- 5.1 మి.మె.ట
4) చైనా- 5 మి.మె.ట
5) రష్యా- 4.1 మి.మె.ట

**ప్రయాణ పర్యాటక సూచీ**

- ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకనామిక్ ఫోరం) నివేదిక ప్రకారం ప్రయాణ, పర్యాటక సూచీ-2024లో భారత్ 39వ స్థానంలో ఉంది. ఈ సూచీలో అమెరికా మొదటి స్థానంలో ఉండగా స్పెయిన్ 2, జపాన్ 3, ఫ్రాన్స్ 4, ఆస్ట్రేలియా 5వ స్థానాల్లో ఉన్నాయి.

**వరల్డ్ హ్యాపీనెస్ ఇండెక్స్**

- ప్రపంచంలో అత్యధిక సంతోషకరమైన దేశాల జాబితా 2024లో భారత్ 126వ స్థానంలో నిలిచింది. ఈ నివేదికను 143 దేశాలతో యూఎస్ ఆధారిత వరల్డ్ హ్యాపీనెస్ ఇండెక్స్ సంస్థ రూపొందించింది. ఈ సూచీలోని ఫిన్లాండ్ మొదటి స్థానంలో ఉండగా డెన్మార్క్ 2, ఐస్‌లాండ్ 3వ స్థానాల్లో ఉన్నాయి. చివరి స్థానంలో అఫ్గానిస్థాన్ నిలిచింది.

**వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ర్యాంకింగ్**

- 2023లో ప్రపంచ విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (వరల్డ్ ఇన్వెస్ట్‌మెంట్ ర్యాంకింగ్) భారత్ 15వ స్థానంలో ఉంది. దీనిలో యూఎస్ఏ మొదటి స్థానంలో ఉండగా చైనా 2, సింగపూర్ 3, హాంకాంగ్ 4, బ్రెజిల్ 5వ స్థానాల్లో ఉన్నాయి.

**అత్యధిక జనాభా**

- భారతదేశ జనాభా 144.17 కోట్లు, చైనా జనాభా 142.5 కోట్లకు చేరినట్లు ఐక్యరాజ్యసమితి పాపులేషన్ ఫండ్ పేర్కొంది.

**16వ ఆర్థిక సంఘం**

- 16వ ఆర్థిక సంఘం ఛైర్మన్‌గా అరవింద్



పనగారియా 2023, డిసెంబర్ 31న నియమితులయ్యారు. 2026, ఏప్రిల్ 1 నుంచి 2031, మార్చి 31 వరకు 16వ ఆర్థిక సంఘం సిఫారసుల కాలావధి. 1) అజయ్ నారాయణ్ ఝా, 2) జార్జ్ మాథ్యూ, 3) నిరంజన్ రాజాధ్యక్ష, 4) సౌమ్యకాంతి సభ్యులు. ఈ కమిషన్ తమ రిపోర్టును 2025, అక్టోబర్ 31 నాటికి సమర్పించాలి

**పంటల ఉత్పత్తి**

- వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ అగ్రస్థానంలో ఉండగా ఉత్తర ప్రదేశ్ 2, పశ్చిమ బెంగాల్ 3వ స్థానంలో ఉన్నాయి.
- గోధుమ ఉత్పత్తిలో ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానం, మధ్య ప్రదేశ్ 2, పంజాబ్ 3వ స్థానంలో నిలిచాయి.
- మొక్కజొన్న ఉత్పత్తిలో కర్ణాటక మొదటి స్థానం, బీహార్ 2, మధ్యప్రదేశ్ 3వ స్థానంలో ఉన్నాయి.
- ఆహార ధాన్యాల ఉత్పత్తిలో ఉత్తర ప్రదేశ్ మొదటి స్థానం, మధ్యప్రదేశ్ 2, పంజాబ్ 3వ స్థానంలో ఉన్నాయి.
- నూనెగింజల ఉత్పత్తిలో రాజస్థాన్ మొదటి స్థానంలో మధ్యప్రదేశ్ 2, గుజరాత్ 3వ స్థానంలో నిలిచాయి.